ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -156 | పేజీలు - 8 | వెల - 03/- | బుధవారం 10 సెప్టెంబర్ 2025


# నేపాల్‌లో హింసాకాండ

**నేపాల్ వీధుల్లో పేట్రేగిన అరాచక శక్తులు**

**మంత్రులు, నేతలపై, ఇండ్లపై దాడులు**

**పార్లమెంట్, సుప్రీం కోర్టు సహా పలు కార్యాలయాలకు నిప్పు.**

**ప్రధాని ఓలి రాజీనామా**

ఖాట్మండు :
నేపాల్‌లో రెండో రోజైన మంగళవారం కూడా నిరసనలు, ఆందోళనల ఉధృతి కొనసాగింది. ప్రభుత్వ అవినీతిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, సోమవారం నాటి పోలీసుల దారుణ చర్యలను ఖండిస్తూ ప్రధాని, అధ్యక్షుడు సహా పలువురు నేతల ఇండ్లకు, పాలక పార్టీ కార్యాలయాలకు ఆందోళనకారులు నిప్పంటించారు. పార్లమెంట్ భవనాన్ని, సుప్రీం కోర్టు భవనాన్ని కూడా వదిలిపెట్టలేదు. మిగతాది 2లో...



# కూటమిలో జోష్

## అనంతపురంలో టీమ్ ఎన్డీఏ తొలిసభకు ఏర్పాట్లు పూర్తి

**అధికారంలోకి వచ్చాక ఎన్డీఏ పార్టీల తొలి ఉమ్మడి సభ**

**అనంతపురంలో 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' పేరుతో భారీ బహిరంగ సభ**

**హాజరుకానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**15 నెలల పాలన, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ**

**సుమారు 3.5 లక్షల మంది హాజరవుతారని అంచనా**

**కూటమి ఐక్యతను చాటేలా సభ నిర్వహణ**



అమరావతి.**సెప్టెంబర్ 9. ( రిపబ్లిక్ న్యూస్)**
15 నెలల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో తొలిసారి రాష్ట్రంలోని మూడు ఎన్డీఏ పార్టీలు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నాయి. అనంతపురంలో 'సూపర్ సిక్స్ – సూపర్ హిట్' పేరిట నిర్వహిస్తున్న ఈ భారీ సభకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. అధికారంలోకి వచ్చాక తొలిసారి టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా రాజకీయ సభను నిర్వహిస్తున్నాయి. ఎన్డీఏ కూటమి తొలి ఉమ్మడి సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, రాష్ట్ర బీజేపీ అగ్రనేతలు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ తదితరులు హాజరు కానున్నారుమిగతాది 2లో...

# 17వ ఉపరాష్ట్రపతిగా సీపీరాధాకృష్ణన్

**ఎన్డీఏ అభ్యర్థికి 452 ఓట్లు,**
**ఇండీ కూటమి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు**

న్యూఢిల్లీ **సెప్టెంబర్ 9. ( రిపబ్లిక్ న్యూస్)**
దేశ 17వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఎన్నికయ్యారు. ఎన్డీఏ అభ్యర్థి అయిన ఆయనకు 452 ఓట్లు రాగా, ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి. 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన పోలింగ్ మంగళవారం పార్లమెంట్ హౌస్‌లోని వసుధ రూమ్ నెంబర్ ఎఫ్ 101లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. మిగతాది 2లో...



# నాలుగు దశల్లో ఎపిలో స్థానిక ఎన్నికలు

**సన్నాహాలు చేపట్టిన ఎన్నికలకమిషన్**

**ఇవిఎంల వాడకంపై చర్చిస్తామన్న కమిషనర్ నీలం సాహ్ని**



అమరావతి.**సెప్టెంబర్ 9. ( రిపబ్లిక్ న్యూస్)**ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వెల్లడించారు. మంగళవారం నాడు అమరావతిలో ఎస్ఈసీ నీలం సాహ్ని మాట్లాడుతూ.. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామన్నారు. అయితే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను వాడారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఇక ఈవీఎంల కొనుగోలు, వినియోగంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మరోవైపు ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలను మూడు నెలల ముందుగానే అంటే.. 2026, జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఐదేళ్ల పదవీ కాలం ముగియడానికి మూడు నెలలు ముందుగామిగతాది 2లో...

# ఎసిబి కస్టడీకి ఐపిఎస్ సంజయ్

**రెండ్రోజుల పాటువిచారణకు అనుమతి**



అమరావతి.**సెప్టెంబర్ 9. ( రిపబ్లిక్ న్యూస్)**
ఐపీఎస్ అధికారి సంజయ్‌ను రెండు రోజుల పాటు- కస్టడీకి అనుమతిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 10, 11 తేదీల్లో సంజయ్‌ను విచారించేందుకు అనుమతినిచ్చింది. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విచారణ చేసుకోవచ్చని ఉత్తర్వుల్లో తెలిపింది.మిగతాది 2లో...

# తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి...

**తదుపరి కార్యాచరణపై**

**సీఎం చంద్రబాబు ఫోకస్**



**తొలి త్రైమాసికంలో 10.50 శాతంగా రాష్ట్ర వృద్ధి రేటు**

**జాతీయ సగటు 8.8 శాతాన్ని అధిగమించిన ఏపీ ప్రగతి**

**రెండంకెల వృద్ధిపై సీఎం చంద్రబాబు సంతృప్తి**

**పరిశ్రమల రంగంలో అత్యధికంగా 11.91 శాతం పెరుగుదల**

**పూర్తి ఆర్థిక సంవత్సరానికి 17.1 శాతం వృద్ధి లక్ష్యం**

**రూ.3.57 లక్షల కోట్లకు చేరిన రాష్ట్ర స్థూల విలువ జోడింపు**

# వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

**ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి**

**రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి**

**కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి**



న్యూఢిల్లీ.**సెప్టెంబర్ 9. ( రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ- అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. మిగతాది 2లో...

# నిందితులను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతివ్వండి

**ఈ-కార్ రేసింగ్ కేసుపై ప్రభుత్వానికి ఏసీబీ లేఖ**



**.సెప్టెంబర్ 9. ( రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో నిందితులను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతినివ్వాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఏసీబీ అధికారులు లేఖ రాశారు. ఈ-కార్ రేసింగ్‌కు సంబంధించి దర్యాప్తు పరంగా అనేక వివరాలను,మిగతాది 2లో...

# కూటమిలో జోష్

.(మొదటి పేజీ తరువాయి)

బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ భారీ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 3.5 లక్షల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. కూటమికి కంచుకోటగా నిలిచిన అనంతపురం జిల్లా ఈ సభకు వేదికైంది. రాష్ట్రంలో ఎన్డీఏ పార్టీలు నిర్వహించే తొలి రాజకీయ సభ కావటంతో దీన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఏడాది కాలంలోనే అత్యంత కీలకమైన నిర్ణయాలతో పాటు ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తి చేసి ప్రజలకు సంక్షేమం అందించటంపై ఈ సభలో ప్రధానంగా మూడు పార్టీల నేతలు ప్రస్తావించనున్నారు.
ఉమ్మడిగా అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలతో ఇప్పటికే లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరింది. అలాగే రాష్ట్రంలో అమరావతి, పోలవరం, పోర్టులు, ఎయిర్ పోర్టు ప్రాజెక్టులు సహా వేర్వేరు అభివృద్ధి కార్యక్రమాల ప్రాజెక్టులు పట్టాలెక్కి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకోనున్న అంశాలను ఈ వేదిక ద్వారా కూటమి పార్టీల అగ్రనాయకత్వం ప్రజలకు వివరించనుంది.

సూపర్ సిక్స్ పథకాల చిహ్నంతో వేదిక
కూటమి సర్కారు అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన లోగోతో రూపొందించిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ తో వేదికను తీర్చిదిద్దారు. 100 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పుతో ఏర్పాటు చేసిన వేదికపై సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేశ్ తో పాటు బీజేపీ రాష్ట్ర నాయకత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆసీనులయ్యేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. సభ నిర్వహిస్తున్న 70 ఎకరాల ప్రాంగణంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ పేరిట జెండాలను, హోర్డింగ్ లను ఏర్పాటు చేశారు. ఇక వేదిక ప్రాంగణానికి దారితీసే మార్గాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ, లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరుల ఫ్లెక్సీలను పార్టీ శ్రేణులు ఏర్పాటు చేశాయి. అనంతపురంలోని ప్రధాన కూడళ్లతో పాటు దారి పొడవునా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన జెండాలు, తోరణాలతో సభకు వచ్చేవారిని ఆహ్వానించేలా స్వాగత ఏర్పాట్లు చేశారు.
మూడు పార్టీల తరపున ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో అనంతపురంలో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. అలాగే భారీస్థాయిలో జనం తరలిరానున్న నేపథ్యంలో తాగునీరు, భోజనాలకు ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడే ఆహారం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

# నేపాల్‌లో హింసాకాండ

(మొదటి పేజీ తరువాయి)
పలువురు మంత్రులు, పార్టీల నేతలపై దాడులు కూడా జరిగాయి. ముఖంపై రక్తమోడుతూ, తగలబడుతున్న ఇండ్ల వద్ద కూలబడిపోయిన నేతలకు సంబంధించి పలు దృశ్యాలు, వీడియోలు బయటకు వచ్చాయి. కాంతిపూర్ పబ్లికేషన్స్, ఖాట్మండు పోస్ట్ వంటి పత్రికల కార్యాలయాలు కలిగిన భవనానికి కూడా ఆందోళనకారులు నిప్పంటించారు. ఖాట్మండు లోయలోని మూడు జిల్లాల్లో ఉదయం నుంచి కర్ఫ్యూను విధించినప్పటికీ ఆందోళనకారులు ఏమాత్రమూ పట్టించుకోలేదు.

**ప్రధాని రాజీనామా**

కాగా, దేశంలో నెలకొన్న అరాచక పరిస్థితుల నేపథ్యంలో మంగళవారం ప్రధాని కె.పి.శర్మ ఓలి తన పదవికి రాజీనామా చేశారు. 'సమస్యకు ఒక పరిష్కారాన్ని కనుగొనేందుకు వీలుగా, రాజకీయంగా దీన్ని పరిష్కరించడంలో సాయపడేందుకు" తాను రాజీనామా చేసినట్టు ఓలి ప్రకటించారు. ఆయన రాజీనామాను అధ్యక్షుడు వెంటనే ఆమోదించారు.
ఈ పరిస్థితుల్లో సైన్యం చేతుల్లోకి పగ్గాలు వెళ్ళేలా కనిపిస్తోంది. మంత్రులు, ఇతర నేతలను ఆర్మీ బ్యారక్స్‌లోకి తరలిస్తున్నట్లు వార్తలందాయి. మంత్రుల ఇండ్లపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో హెలికాప్టర్ల ద్వారా వారిని తరలిస్తున్నట్టు ఖాట్మండు పోస్ట్ తెలిపింది. ఆందోళనలు, నిరసనలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించడాన్ని ఖండిస్తూ ఆరోగ్య శాఖ మంత్రి రాజీనామా చేశారు.
దేశంలో సామాజిక మాధ్యమాలపై విధించిన నిషేధాన్ని ప్రభుత్వం ఎత్తివేసినప్పటికీ ఆందోళనకారులు తమ ఆందోళన లను విరమించలేదు. ప్రధానంగా జెడ్ జనరేషన్ ప్రభుత్వ అవినీతిని తీవ్రంగా ఖండిస్తోంది. సోమవారం నాడు ఉధృతంగా ప్రారంభమైన నిరసనలు, ఆందోళ నల్లో 19మంది మరణించగా, 400మందికి పైగా గాయపడ్డారు.

**సంయమనం పాటించాలి : ఆర్మీ విజ్ఞప్తి**

సంయమనం పాటించా లంటూ ఆందోళనకారులకు ఆర్మీ విజ్ఞప్తి చేసింది. దేశ సార్వభౌమాధికా రానికి, ప్రాదేశిక సమగ్రతకు కట్టుబడి వున్నామని ప్రకటించింది. తాజా పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని పేర్కొంది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా వుండి, దేశ ఐక్యతను, సామాజిక సామరస్యతను కాపాడాలని కోరింది. అరుదైన రీతిలో నేపాల్ ఆర్మీ, ఇతర భద్రతా సంస్థల చీఫ్‌లు కలిసి సంయుక్తంగా ప్రజలను సంయమనం పాటించాలంటూ విజ్ఞప్తి చేశారు. జాతీయ ఆస్తులను కాపాడుకోవాలని కోరారు. ఈ ప్రకటనపై ఆర్మీ చీఫ్ అశోక్ రాజ్ సిగ్డల్, చీఫ్ సెక్రెటరీ ఏక్‌నారాయణ్, హోం కార్యదర్శి, సాయుధ పోలీసు బలగాల చీఫ్ ప్రభృతులు సంతకాలు చేశారు.

**బట్టలు ఊడదీసి నడిరోడ్డుపై లాక్కెళుతూ%**

%నేపాల్ డిప్యూటీ ప్రధాని, ఆర్థికమంత్రి విష్ణుప్రసాద్ పౌడల్‌పై నిరసనకారులు చేయి చేసుకున్నారు. ఆయన బట్టలు కూడా ఊడదీసి కొంతమంది వ్యక్తులు ఆయన కాళ్లూ, చేతులుపట్టుకుని ఈడ్చుకుని వెళు తున్న వీడియోలు బయటకు వచ్చాయి. మాజీ మంత్రి ఏక్‌నాథ్ ఢకాల్‌ను కూడా అలాగే బట్టలూడదీసి వీధుల్లో ఈడ్చుకువెళ్ళారు.

**విదేశాంగమంత్రి నిర్బంధం**

పాలక సంకీర్ణంలో భాగస్వామి అయిన నేపాలీ కాంగ్రెస్ నేత షేర్ బహదూర్ దేబా, ఆయన భార్య, ప్రస్తుత విదేశాంగ మంత్రి అర్జూ రాణా దేబాలపై వారి నివాసంలోనే దాడి జరిగింది. వారిని ఆందోళనకారులు తొలుత తమ కస్టడీలో అట్టిపెట్టుకున్నారు. ఇంటిని మొత్తంగా విధ్వంసం చేశారు. తర్వాత మండుతున్న ఇంటి నుండి మంత్రిని తరలించారు.

# వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

(మొదటి పేజీ తరువాయి)
ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీ-లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

# తొలి త్రైమాసికంలో రెండంకెల వృద్ధి...

## తదుపరి కార్యాచరణపై సీఎం చంద్రబాబు ఫోకస్

అమరావతి.సెప్టెంబర్ 9. ( రిపబ్లిక్ న్యూస్)
సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో అన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు.
పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలని అన్నారు.
పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి
జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు.
ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

# 17వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

(మొదటి పేజీ తరువాయి)
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభానేత జేపీ నడ్డా, రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ నేత సోనియా గాంధీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎస్పీ నేత అఖిలేష్ యాదవ్, ఎన్సీపీ ఎంపీ శరద్‌పవర్, సీపీఐ(ఎం) ఎంపీలు జాన్ బ్రిట్టాస్, కె. రాధాకృష్ణన్, అమ్రారామ్, ఎస్.వెంకటేషన్, కేంద్ర మంత్రులతో సహా వివిధ పార్టీలకు చెందిన 767 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన తరువాత ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. అనంతరం ఉపరాష్ట్రపతి ఎన్నిక రిటర్నింగ్ అధికారి, రాజ్యసభ సెక్రెటరీ జనరల్ పీసీ మోడీ ఫలితాలను వెల్లడించారు. మొత్తం 767 మంది ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 98.2 శాతం ఓట్లు పోలయ్యాయని అన్నారు. అందులో 752 ఓట్లు చెల్లుబాటు కాగా, 15 ఓట్లు చెల్లనివిగా పీసీ మోడీ తెలిపారు. ఎంపీ ఓటు వేయడానికి నిరాకరించడంతో ఒక పోస్టల్ బ్యాలెట్ రద్దు చేసినట్టు పేర్కొన్నారు. రాధాకృష్ణన్‌కు మొదటి ప్రాధాన్యత ఓట్లు 452 రాగా, బి. సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు వచ్చాయని తెలిపారు. దేశ ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం ఎన్నికల ఫలితాలను కేంద్ర ఎన్నికల సంఘానికి అందజేస్తామని పీసీ మోడీ తెలిపారు.

## రాధాకృష్ణన్‌కు పలువురు అభినందనలు

దేశ 17వ ఉపరాష్ట్రపతిగా గెలుపొందిన సీపీ రాధాకృష్ణన్‌కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షాతో పాటు ఇతర కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సంప్రదాయాలను రాధాకృష్ణన్ కాపాడతారని, ప్రతిపక్షాలకు సరైన సమయం కేటాయిస్తారని ఆశిస్తున్నానని ఖర్గే అన్నారు.

# ఎసిబి కస్టడీకి ఐపిఎస్ సంజయ్

(మొదటి పేజీ తరువాయి)
న్యాయవాది సమక్షంలో విచారణ జరపాలని స్పష్టం చేసింది. విచారణకు ముందు, తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించింది. 11వ తేదీ సాయంత్రం విచారణ ముగిసిన తర్వాత కోర్టులో హాజరుపరచాలని ఆదేశాల్లో పేర్కొంది. ఇటీవల సంజయ్‌ను 3 రోజుల పాటు- కస్టడీకి తీసుకుని గొల్లపూడి ఏసీబీ కార్యాలయంలో అధికారులు విచారించారు. విచారణకు అతను సహకరించకపోవటంతో రెండోసారి నాలుగు రోజుల కస్టడీ కోరుతూ పిటీషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన ఏసీబీ కోర్టు రెండు రోజులకు అనుమతినిచ్చింది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో సంజయ్ ఏసీబీ కోర్టులో ఇటీ-వల లొంగిపోయారు. రూ.1.5 కోట్ల నిధులు అవకతవకలు జరిగాయని ఏసీబీ అధికారులు ఆయనపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

# నాలుగు దశల్లో ఎపిలో స్థానిక ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)
ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు- చేయాలని భావిస్తోంది. ఈ మేరకు పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఇటీవల లేఖలు రాశారు. నగర పాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీ కాలం 2026, మార్చిలో.. అలాగే సర్పంచుల పదవీ కాలం సైతం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగియనుంది. దీంతో మూడు నెలలు ముందే ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు- చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తన లేఖలో తెలిపారు. షెడ్యూల్ మేరకు 2025 అక్టోబర్ 15లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రచురించాలి. నవంబర్ 1 నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాలి. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలి. డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి. చివరకు అంటే.. 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి.. అదే నెలలో ఫలితాలు ప్రకటించాల్సి ఉంటుంది.

## మావోయిస్ట్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

## తిరుపతి అలియాస్ దేవ్‌జీ స్వస్థలం కోరుట్ల

ఖమ్మం.సెప్టెంబర్ 9. ( రిపబ్లిక్ న్యూస్)మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన తిపిరి తిరుపతి అలియాస్ దేవ్'జీని ఆ పార్టీ కేంద్ర కమిటీ- సభ్యులు ఎన్నుకున్నట్లు- సమాచారం. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికారిక నియామక లేఖ విడుదల చేసినట్లు- ప్రచారం జరిగినా, ఆ లేఖ వెలుగులోకి రాలేదు. అయితే ఈ నియామక విషయం మంగళవారం ప్రచారంలోకి వచ్చింది. మావోయిస్టు జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఇటీవల ఎన్కౌంటర్లో మరణించిన అనంతరం కొద్ది నెలలుగా మావోయిస్టు దళపతి నియామకం జరగలేదు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల అనంతరం, తాజాగా తెలంగాణ దళిత కుటుంబానికి చెందిన తిరుపతి నియామకం వెలుగులోకి వచ్చింది. మావోయిస్టు పార్టీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎందరో దళ సభ్యులు కీలక నాయకులుగా పనిచేసిన చరిత్ర ఉంది. తాజాగా మళ్లీ తెలుగువాడికే మావోయిస్టు పార్టీ దళపతిగా అవకాశం లభించడం ప్రత్యేకతను సంతరించుకుంది. మావోయిస్టు పార్టీ నూతన జాతీయ ప్రధాన కార్యదర్శి తిపిరి తిరుపతి అలియాస్ దేవ్'జీ... సంజీవ్, చేతన్, రామన్న, దేవ్'జీ అనే పేర్లతో దళంలో కీలక బాధ్యతలు పోషించారు. అయితే చిరకాలంగా దళంలో దేవ్'జీ అనే పేరే వాడకంలో ఉంది. కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం సమయంలో ఆర్ఎస్ యూ అధ్యక్షునిగా తిరుపతి పనిచేశారు. అనంతరం 1983లో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ తీసుకున్నారు. 1984లో ఆయనను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్'కు తరలించగా,బెయిల్'పై ఇంటికి వచ్చిన తిరుపతి అడ్వకేట్'ను కలిసి వస్తానని వెళ్లి, మళ్లీ ఇంతవరకు తిరిగి రాలేదు. దళంలోకి వెళ్లిన తర్వాత కుటుంబ సభ్యులు ఆయన్ని కలవాలని ఎంత ప్రయత్నించినా వీలు కాలేదు. అయన కూడా స్వగ్రామానికి రావడానికి, బంధువులకు కలవడానికి ప్రయత్నించలేదు.దళంలో చేరిన తిరుపతి మొదట మహారాష్ట్రలోని గడిచిరోలి జిల్లా కార్యదర్శిగా సంజీవ్ పేరుతో పనిచేశారు.

# నిందితులను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతివ్వండి

(మొదటి పేజీ తరువాయి)
ఆధారాలను నిందితుల నుంచి సేకరించటం జరిగిందని ఈ సందర్భంగా లేఖలో ఏసీబీ అధికారులు పేర్కొన్నట్టు తెలిసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఈ-కార్ రేసింగ్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. కాగా దీని నిర్వహణ కోసం ఇంగ్లాండ్‌కు చెందిన కంపెనీకి రూ.54 కోట్లను చెల్లించారనీ, అయితే ఇందుకు ప్రభుత్వపరమైన నిబంధనలు, మార్గదర్శకాలను ఏ మాత్రమూ పట్టించుకోలేదని కూడా వివరించినట్టు సమాచారం. ముఖ్యంగా హెచ్ఎండీఏ నుంచి కార్ రేసింగ్‌ను నిర్వహించటానికి గానూ రూ.54 కోట్ల మేర చెల్లింపులు జరిపారనీ, ఈ విషయంలో ఆర్బీఐ నుంచి ఎలాంటి అనుమతులూ పొందలేదనీ, అందుకు గానూ రూ.7 కోట్లను జరిమానాగా ఆర్బీఐ రాష్ట్ర ప్రభుత్వానికి విధించిందని కూడా పేర్కొన్నారని తెలిసింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై సమగ్ర విచారణ జరపాలని ఏసీబీని ఆదేశించింది. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు దర్యాప్తును చేపట్టి ఈ-కార్ రేసింగ్‌తో సంబంధమున్న అప్పటి రాష్ట్ర మునిసిపల్ వ్యవహారాల శాఖ మంత్రి, ప్రస్తుత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ప్రధాన నిందితుడిగా, అప్పటి హెచ్ఎండీఏ డైరెక్టర్, ప్రస్తుత సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను రెండో నిందితుడిగా, హెచ్ఎండీఏ సీఎఫ్ఓ బి.రెడ్డిని మూడో నిందితుడిగా పేర్కొంటూ ఎఫ్ఐఆర్‌ను కూడా నమోదు చేసింది. పైన పేర్కొ న్నవారితో పాటు ఈ-కార్ రేసింగ్‌ను నిర్వహించిన ఇంగ్లాండ్ కంపెనీ నెక్స్ట్ జెన్ సీఈఓ కిరణ్‌లను కూడా విచారించింది. మొత్తమ్మీద తాము ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నిందితులను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతులివ్వాలని తాజాగా ప్రభుత్వానికి ఏసీబీ అధికారులు లేఖ రాసినట్టు తెలిసింది. దీనిపై ప్రభుత్వం ఇచ్చే అనుమతి కోసం ఏసీబీ అధికారులు ఎదురు చూస్తున్నట్టు సమాచారం.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

బుధవారం 10 సెప్టెంబర్ 2025

# నందిగామలో “అన్నదాత పోరు”

## - యూరియా బ్లాక్ మార్కెట్ ఆపాలని డిమాండ్ చేసిన వైసీపీ






**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్9 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామలో యూరియా బ్లాక్ మార్కెట్‌ను అరికట్టి రైతులకు సరిపడా ఎరువులు అందించా లని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ “అన్నదాత పోరు” నిర్వహించింది. ర్యాలీకి అనుమతి లేదని పోలీసులు అడ్డుకున్నా, నాయకులు ఆర్డీవో కార్యాలయంలో నిరసన తెలిపారు.
ఈ కార్యక్రమంలో దేవినేని అవినాష్, మొండితోక జగన్మోహనరావు, %మీాజ% అరుణ్ కుమార్, వెల్లంపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

# వెలగని వీది దీపాలు ఇబ్బందుల్లో ప్రజలు

## పంచాయతీలకు పాలక వర్గాలు లేక ప్రజల అవస్థలు

**మల్లాపూర్ సెప్టెంబరు 10. (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండల పరిధిలోని రేగుంట గ్రామంలో గత కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదు. దాంతో రాత్రి వేళల్లో ప్రజలు బయటకు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. వాన కాలం కావడంతో రాత్రి సమయంలో పాములు, తేళ్లు లాంటి విష పురుగులు బయటికి వస్తున్నాయి. రాత్రి సమయంలో వీధి దీపాలు కూడా వెలగకపోవడంతో ఇండ్ల నుండి బయటకు వెళ్లాలంటే గ్రామ ప్రజలు జంకుతున్నారు. గ్రామ కార్యదర్శికి తమ సమస్యలు చెప్పినప్పటికీ పంచాయతీలో నిధులు లేవని సాకు చెప్తున్నారని గ్రామస్తులు వాపోయారు. ఇట్టి సమస్య గురించి గ్రామ పంచాయతీ కార్యదర్శి గారిని రిపబ్లిక్ న్యూస్ రిపోర్టర్ పోన్లో సంప్రదించగా వాస్తవానికి గ్రామ పంచాయతిలో నిధులు లేవని, కానీ వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు.



# సిర్పూర్ గ్రామంలో సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్ఠ...

## సనాతన ధర్మ పరిరక్షకులు, బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్...

**మల్లాపూర్ సెప్టెంబరు 10. (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో మంగళవారం బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. భోగ్ బండర్, ప్రాణప్రతిష్ట సేవలాల్ మహారాజ్ ధర్మ గురువు శ్రీ ఆడే ప్రేమ్ మహారాజ్ గారి చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షకులు, బంజారాల గురువు, ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ హిందూ ధర్మాన్ని, ఆధ్యాత్మిక, ధార్మిక పరంపరాగతమైన విలువలను, విశిష్టతను హిందువులకు, బంజారాలకు తెలియజేసి వారిని ఉద్ధరింపజేశారని, సాక్షాత్ భగవంతుడే బంజారాలను ఉద్దరించడానికి సేవాలాల్ మహారాజ్ రూపంలో అవతరించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా గోవింద్ నాయక్ మాజీ సర్పంచ్,అల్ ఇండియా బంజారా సేవ సంఘ్, ఏ ఐ బి యస్ యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు,నునావత్ రాజు టి జి యు యస్ జిల్లా అధ్యక్షులు, నునావత్ గోవింద్ నాయక్, భూక్యా ధర్మ నాయక్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### రాయికల్ పట్టణములో జిఎంఆర్ వరలక్ష్మి ఉపాధి శిక్షణ కేంద్రం

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ వసతి సౌకర్యం

## -సూపర్వైజర్ ఎనగాందుల ప్రమోద్

**రాయికల్ పట్టణం.సెప్టెంబర్ 9. ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో జిఎంఆర్ వరలక్ష్మి ఉపాధి శిక్షణ కేంద్రంలో ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజనం వసతి బోధన సౌకర్యాలు ఉన్నాయని సూపర్వేజర్ ఎనుగందుల ప్రమోద్ తెలిపారు నిరుద్యోగ యువతీ యువకులకు ఎలక్ట్రిషన్ గా పదో తరగతి పాసై 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉండాలని అలాగే ఉచిత కుట్టు మిషన్ మహిళలకు మాత్రమే కనీస విద్యార్హతలు 5వ తరగతి నుండి కనీసము 18 నుండి 30 సంవత్సరాలు ఉండాలని ఓంహెల్తు ఎయిడ్ కొరకు మహిళలు మాత్రమే పదో తరగతి పాస్అయి ఉండాలి ఉచిత భోజనం 90 రోజుల శిక్షణ పూర్తి చేసుకుని వారికి మా సంస్థ ద్వారానే ప్రైవేట్ ఉద్యోగాలు మా సంస్థ ద్వారానే పనిలో చేరుస్తామని తెలిపారు ఉమ్మడి రాష్ట్రలా నుండి




ఎక్కడినుండైనా మా శిక్షణ కేంద్రం లొ చేర్చుకుంటామని కనీస విద్యా అర్హతలు కుట్టు మిషన్ వారికి ఐదు నుండి 10 వ తరగతి పాస్ అయి ఉండాలి మహిళలు మాత్రమే అర్హులు ఎలక్ట్రిషన్కు యువకులు కనీసం పదో తరగతి పాస్ అయి ఉండాలి ఓం హెల్త్ ఎయిడ్ శిక్షణ కొరకు మహిళలు మాత్రమే అర్హులు కనీసం 10వ తరగతి పాస్ అయి ఉండాలని ఆధార్ కార్డ్ పాస్పోర్ట్ సైజ్ నాలుగు ఫోటోలు విద్యార్హత పత్రాలు బ్యాంకు పాస్బుక్ రేషన్ కార్డ్ కుల ధ్రువీకరణ పత్రలు అవసరం ఉంటాయని ఇందులో కులమతాలకు అనే భేదాలు లేకుండా ఈ జి ఎం ఆర్ వరలక్ష్మి ఉపాధి కేంద్రం లో ఎవరు అయినా చేరవచ్చు ఒక్కొక్క క్లాస్ లో 30 మందిని మి%శీ%చకుండా ఉండాలని తెలిపారు మూడు శిక్షనాతరగతులలో 90 మంది మాత్రమే ఉండగలరు చిరునామా కోరకై జిఎంఆర్ వరలక్ష్మి ఉపాధి కేంద్రం చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనం ఇంద్రానగర్ రోడ్ కొమురం భీమ్ విగ్రహం దగ్గర రాయికల్ పట్టణం జిల్లా జగిత్యాల్ తెలంగాణ 505460
టేలిఫోన్ నంబర్ 913357573636, 8500883193 ఈ నెంబర్లపై సంప్రదించవచ్చు ఈ వసతి గృహము లో వార్డెన్ వంట కొరకై మనుషులు అవసరం జీతం 10000 రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు

# ఘనంగా దేవస్థానాల పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం

**కాకినాడ, సెప్టెంబర్ 9: ( రిపబ్లిక్ న్యూస్ )**
కాకినాడ నగరంలో రెండు అత్యంత ప్రాచీన దేవాలయాలకు చెందిన పాలకవర్గం పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. కాకినాడ సంత చెరువు వద్ద ఉన్న శ్రీ కనకదుర్గమ్మ తల్లి దేవస్థానం, దేవాలయ వీధిలో ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామి వారి దేవస్థానంల పాలక మండలిల అత్యంత ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమాలను నిర్వహించారు. సర్ప చెరువు వద్దనున్న కనకదుర్గమ్మ ఆలయ దేవస్థానమునకు రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా సొల్లేటి వెంకట నాగలక్ష్మి, మల్లాడి వీరబాబు, సత్యంశెట్టి రాజేష్, నేరేళ్ల పల్లవి, ఆకెళ్ళ ప్రసాద్, ఓలేటి తులసి ముత్యాల ప్రకాష్, పట్నాల వీర రాఘవ, వంక మాలతిలు ఈ



కార్యక్రమం ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే దేవాలయం వీధిలో ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండల చైర్మన్ గా పల్ల నారాయణ బాబు సురేష్ పాలక మండల్ సభ్యులుగా కాకి శ్రీనివాసరావు, భమిడిపాటి శ్రీకృష్ణ కాంతిలాల్ చౌదరి, కోడూరు కుమారస్వామి, బుంగా చిన్న నూకాలమ్మ, లవుడు సత్యవేణి, అరుగుల దేవి ప్రసన్న, ఎన్వీఎస్ఎస్ శైలజలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ రెండు కార్యక్రమాల్లో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడలో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరజిల్లాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయం దేవస్థానం కమిటీ దేవుని దర్శనం సజావుగా జరిపించాలని కోరారు. ఇదిగో ఒక బాధ్యతగా భావించాలని మండలి సభ్యులను కోరారు.
ఈ కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు మల్లిపూడి వీరు, గ్రంధి బాబ్జి, ఎనిమిరెడ్డి మాలకొండయ్య, తుమ్మల బాబు, తలాటం సత్య, ఆకుల వెంకటరమణ, వివి స్వామి కార్యనిర్వహణాధికారి ఆర్ రాజేశ్వరరావు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతు సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని వైసీపీ ధర్నా

**కాకినాడ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9, ( రిపబ్లిక్ న్యూస్ )**
: రాష్ట్రంలో రైతులు అనేక రకాలుగా సమస్యలతో బాధపడుతున్నారని వాటిపై ప్రభుత్వం స్పందించి వారిని ఆదుకోవాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రాష్ట్ర పిలుపులో భాగంగా అన్నదాత పోరును కాకినాడలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. దీంతో కార్యాలయం ఎదుట రోడ్లన్నీ నిర్మానుషమయ్యాయి. రాష్ట్రంలో రైతుల కోసం, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల పంటల ధరలు, సేల్స్‌పై ప్రభావం పడి రైతులకు తగిన మద్దతు లభించక.



పంటల ధరలు తగ్గి రైతులు ఇబ్బందులు పడడం జరుగుతోందన్నారు. బియ్యం విషయంలో రైతులు సరైన ధర పొందలేకపోతున్నారని మార్కెట్‌లో బియ్యం ధరలు తగ్గిపోవడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారన్నారు. రాష్ట్రంలోని పలు కేంద్రాల్లో పంటలకు అవసరమైన యూరియా ఎరువులు చాలా కొరతగా ఉన్నాయని తక్షణమే వాటిని రైతులకు అందించాలని కోరుతూ వైసీపీ శ్రేణులు ధర్నా చేపట్టాయి. అనంతరం ధర్నా చేస్తున్న వారి దగ్గరికి కాకినాడ ఆర్డిఓ ఎస్ మల్లిబాబు వెల్లి వినతిపత్రం స్వీకరించారు.
ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, వంగా గీత, బెజవాడ సత్యనారాయణ, పితాని శ్రీనివాసరావు, జమ్మలమడుగు నాగమణి, అల్లి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

# వృద్దురాలి హత్య కేసు ను చేధించిన కర్నూలు త్రీ టౌన్ పోలీసులు.

**రోకలి బండ, బంగారు ఆభరణాలు, బ్యాంకు పాసుపుస్తకాలు, చెక్ బుక్ లు స్వాధీనం**

**నిందితురాలి వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాకు వెల్లడించిన...**

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 9)**
కర్నూలు లో ఈనెల 1 వ తేదీ జరిగిన కర్నూలు టౌన్ , గణేష్ నగర్ కు చెందిన కాటసాని శిలలీల (75) హత్య కేసును కర్నూలు త్రీ టౌన్ పోలీసులు చేధించారు.
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు త్రీ టౌన్ సిఐ శేషయ్య, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడుతో కలిసి జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో నిందితురాలి వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు.ఇంట్లో పని మనిషి కురువ వరలక్ష్మి (49) హత్య చేసి శివలీల ఒంటి పై ఉన్న బంగారు ఆభరణాలు తీసుకుని వెళ్లినట్లు తెలిపారు.మెయిన్ రోడ్డు లో ఉన్న సీసీ టీవీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నిందితురాలిని గుర్తించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లాలో 5 వేల సిసి కెమెరాలను ఇటీవల కాలంలో ఏర్పాటు చేశామన్నారు.కర్నూలు పట్టణంలోనే 2 వేల సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. నిందితురాలి వేలిముద్రలు ఘటన జరిగిన ప్రాంతంలో గుర్తించామన్నారు. శివలీలను రోకలి బండతో తలపై కొట్టి హత్య చేసిందన్నారు. ముద్దాయి నుంచి 11 తులాల బంగారు ఆభరణాలు , బ్యాంకు పాసు పుస్తకాలు, చెక్ బుక్ లు, హత్య కు ఉపయోగించిన రొకలి బండను స్వాధీనం చేసుకున్నారు.ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ తో పాటు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, కర్నూలు త్రీ టౌన్ సిఐ శేషయ్య, కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు, పోలీసు సిబ్బంది ఉన్నారు.
కేసును త్వరితగతిన చేధించిన పోలీసు అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అభినందించిన రివార్డులు అందజేశారు.
హెడ్ కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, శేఖర్ బాబు, ప్రతాప్ కుమార్. కానిస్టేబుల్స్ నాగరాజు, చంద్రబాబునాయుడు, పరమేశ్వరుడు, సమీర్, రాముడు, వీరబాబు, హెూంగార్డు ఇబ్రహీంలను జిల్లా ఎస్పీ అభినందించారు.

# మానసికొల్లాసానికి క్రీడలు దోహదం

**రాయికల్ రురల్ సెప్టెంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండలంలోని మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భూపతిపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడలను మండల రెవెన్యూ అధికారి నాగార్జున మరియు ఎంపీడీవో చిరంజీవి మండల విద్యాధికారి రాఘవులు ఎంపీవో సుష్మా ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని క్రీడల వల్ల క్రమశిక్షణ అలవర్చుకోవడానికి వ్యక్తి పరిపూర్ణ వికాసానికి ఉపయోగపడతాయని తెలిపారు, గెలుపోటములు సహజమని మానసిక విద్యతో పాటు శారీరక విద్య అవసరమని పేర్కొన్నారు. దాదాపు దీనిలో 18 గ్రామాల నుండి జట్లు వచ్చాయి అదేవిధంగా 350 వరకు క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు వి రమణి ఎస్ జిఎఫ్ కన్వీనర్ కృష్ణ ప్రసాద్, ఆర్గనైజర్ రాజగోపాల్, మండల వ్యాయామ ఉపాధ్యాయులు, ఆశ వర్కర్ అనురాధ, ప్రశాంతి,ఏ ఎన్.ఎం జలజ గ్రీన్ వుడ్ స్కూల్ కరస్పాండెంట్ మహేష్ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# కథనానికి స్పందించిన విద్యుత్ అధికారులు

## లైన్ ఇన్ స్పెక్టర్ ఎల్లయ్యకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు గ్రామస్తులు

**చౌడేపల్లి సెప్టెంబర్ 09.(రిపబ్లిక్ న్యూస్ )**
చౌడేపల్లి మండలం చారాల పంచాయతీ కురప్పల్లె గ్రామంలో మెయిన్ రోడ్డు ప్రక్కన సింగల్ ఫేస్ ట్రాన్స్ ఫార్మర్ మరియు త్రీఫేస్ ట్రాన్స్ ఫార్మర్ లు చాలా క్రిందన అమర్చి ప్రజలకు చాలా ప్రమాదకర స్థితిలో ఉంది అని పయనించే సూర్యుడు దినపత్రికలో ప్రకటన ఇవ్వగా వె ను వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదకర స్థితిలో ఉన్న వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లను విద్యుత్ అధికారులు స్పందించి చాలా క్రిందన అమర్చిన ట్రాన్స్ ఫార్మర్లను ఎత్తులో అమర్చి రైతులకు పశువులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా విద్యుత్ తీగల కు బైండింగ్ చేయడం జరిగింది ఈ ప్రమాదకర స్థితిలో ఉన్న వాటిని సరిచేసి నందుకు లైన్ ఇన్ స్పెక్టర్ ఎల్లయ్యకు గ్రామస్తులు రైతులు కృతజ్ఞతలు తెలిపారు





# హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్టు.

## నిందితుల వివరాలను మీడియాకి వెల్లడించిన. ఎం పార్థసారథి, కర్నూలు వన్ టౌన్ సీఐ

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 9)**
అరెస్టు కాబడిన ముద్దాయిల వివరాలు.
షేక్ ఇమ్రాన్, (37 సం), తండ్రి సలీం బాష గనిగల్లీ , కర్నూలు టౌన్ .
షేక్ యూసుఫ్ , (22 సం) తండ్రి అస్లాం గనిగల్లీ, కర్నూలు టౌన్.
కర్నూలు ఒకటవ పట్టణం పోలిస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు టౌన్, రాధాకృష్ణ థియేటర్ సమీపంలోని మద్గియాన్ కి మసీద్ వద్ద 01.09.2025 వ తేదిన సాయంత్రం సుమారు 7 గంటల కాలమపుడు షేక్ ఇజహర్ అహ్మద్ అనే వ్యక్తి తన తండ్రి షేక్ గౌస్ నిసార్ అహ్మద్ తో పాటు మసీదులో నమాజ్ చేసుకొని బయటకు రాగానే కర్నూలు టౌన్ గనిగల్లి కి చెందిన ముద్దాయిలు ఇమ్రాన్, ఇర్ఫాన్ లు వారి అనుచరులు షేక్ జాహీన్ అహ్మద్ ఏ జహంగీర్ ఎస్ఎండి ఇర్ఫాజ్ మరియు యూసుఫ్ లతో కలసి షేక్ ఇజహర్ అహ్మద్ ని చంపాలనే ఉద్దేశ్యంతో అతని పై దాడిచేసి కత్తులతో



కత్తులతో కొట్టి పొడిచి రక్తగాయములు కలిగించగా అతడిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 8 గంటలకు చనిపోగా, అతడి తండ్రి షేక్ గౌస్ నిసార్ అహ్మద్ ఫిర్యాదు మేరకు కర్నూల్ వన్ టౌన్ పోలీస్ లు కేసు నమోదు చేసినారు. ముద్దాయిల కోసం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో, కర్నూలు వన్ టౌన్ పిఎస్ ఎం.పార్థసారథి, సీఐ, కోడుమూరు సిఐ తబరేజ్ కర్నూల్ టూ టౌన్ సిఐ నాగరాజ రావు, కర్నూల్ వన్ టౌన్ ఎస్ఐ ఎం తిమ్మారెడ్డి మరియు సిబ్బందిని బృందాలుగా నియమించి గాలింపు చర్యలను చేపట్టడం జరిగింది. దర్యాప్తులో భాగముగా నిన్నటి దినము అనగా 08.09.2025 వ తేదీన ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండు కు పంపడమైనది.
తదుపరి రాబడిన సమాచారం మేరకు కర్నూలు 1 టౌన్ పిఎస్ సీఐ, ఈ దినము అనగా 09.09.2025 వ తేదీన సాయంత్రం 4 గంటలకు కర్నూలు టౌన్ రాఘవేంద్ర ఘాట్, కోట వీధి, తుంగభద్ర నది ఒడ్డున పరారిలో ఉన్న పై తెలిపిన ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారి దగ్గర నుండి నేరానికి ఉపయోగించిన ఒక కత్తిని స్వాదినము చేసుకున్నారు.
కేసును సత్వరం ఛేదించిన కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ని మరియు పోలీసు అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ అభినందించినారు.

# మంత్రి టీజీ భరత్ పై చేస్తున్న ఆరోపణలు నిజం కాదు.

**కర్నూల్ నగరంలోని ఏ క్యాంపు, బి క్యాంపు క్వార్టర్స్ లో అనధికారికంగా నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించడంలో**

**అక్రమంగా క్వార్టర్ లను అద్దెకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్న వారే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారు.**

**కర్నూల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు ,పార్టీ నాయకుల వెల్లడి .**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 9)**

కర్నూల్ నగరంలోని ఏ క్యాంపు తో పాటు, బి క్యాంపులో ఉన్న క్వార్టర్లలో అనధికారికంగా నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించడంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పాత్ర ఉందని కొంతమంది చేస్తున్న దుష్ప్రచారం లో వాస్తవం లేదని తెలుగుదేశం పార్టీకి చెందిన కార్పొరేటర్లు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు, టిడిపి నాయకులు స్పష్టం చేశారు. కర్నూల్ నగరంలోని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీకి చెందిన 22వ వార్డు ఇంచార్జ్ ,న్యాయవాది శ్రీధర్, కార్పొరేటర్లు పద్మలత రెడ్డి ,క్రాంతి కుమార్ ,16వ వార్డు ఇన్చార్జి రామాంజనేయులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శ్రీధర్, పవన్ కుమార్, మారుతి శర్మ, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజు యాదవ్ తదితరులు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు నగరం రాజధానిగా ఉన్న సమయంలో కర్నూల్ లోని ఏ క్యాంపు, బి క్యాంపులో నిర్మించిన క్వార్టర్లలో కొంతమంది అనధికారికంగా నివసిస్తున్నారని తెలియజేశారు. వీరిని ఖాళీ చేయించాలని అధికారులు ఎంతో కాలంగా వారికి నోటీసులు జారీ చేసి కోరుతున్నారని తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఉన్న భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని, ఇక్కడ ఉన్న మురుగునీటి కాలువ వ్యవస్థ పూర్తిగా పాడైపోయిందని స్పష్టం చేశారు. ఏ క్యాంపు, బి క్యాంపు క్వార్టర్లలో అనధికారికంగా నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని గత సంవత్సరం నవంబర్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అధికారులు నోటీసులు జారీ చేశారని చెప్పారు. ఈ నేపథ్యంలో అక్కడ అనధికారికంగా నివాసం ఉంటున్న వారు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ను కలిసి ఆరు నెలలు గడవు కోరారని తెలిపారు. వారి విజ్ఞప్తిని అర్థం చేసుకున్న రాష్ట్ర మంత్రి టీజీ భరత్ వారికి ఈ ఏడాది జూన్ నెలాఖరి వరకు గడువు ఇచ్చారని, ఆలోగా ఖాళీ చేయాలని సూచించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే చాలామంది అక్కడ అనధికారికంగా నివాసం ఉంటున్న వారు గృహాలను ఖాళీ చేసి వెళ్లిపోయారని తెలిపారు. జూన్ నెలాఖరి వరకు గడువు ఇచ్చినప్పటికీ ప్రస్తుతం సెప్టెంబర్ మాసంలో ఉన్నప్పటికీ అక్కడ అనధికారికంగా నివాసం ఉంటున్న వారు ఖాళీ చేయలేదని, ఈ నేపథ్యంలో అధికారులు జారీ చేసిన నోటీసులకు స్పందన లేకపోవడంతో వారిని ఖాళీ చేయించేందుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఈ క్రమంలో కృష్ణ అనే వ్యక్తి ఏ క్యాంప్ తో పాటు బి క్యాంప్ లో ఉన్న క్వార్టర్లను ఖాళీ చేయించడంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పాత్ర ఉన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని వివరించారు. ఈ ప్రాంతంలో 10 నుంచి 15 వరకు గృహాలను తీసుకొని అనధికారికంగా అద్దెకి ఇచ్చి ఆదాయం పొందుతున్న వారు అమాయకులను రెచ్చగొట్టి ఈ ఖాళీ చేసే ప్రక్రియకు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ను బాధ్యుడిని చేస్తూ అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని తెలియజేశారు. ఈ క్వార్టర్లలో నివాసం ఉంటున్న వారికి వారి కోరిన దానికంటే రెండు నెలలు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అధికంగా సమయం ఇచ్చిన విషయాన్ని కూడా మర్చిపోయి ఆయనపై నిందలు వేయడం ఎంత మాత్రం తగదని చెప్పారు. కేవలం ఏ క్యాంపు తో పాటు బి క్యాంప్ లో అధిక సంఖ్యలో క్వార్టర్ల ను ఆక్రమించుకొని వాటిని అక్రమంగా అద్దెకి ఇచ్చి ఆదాయం పొందుతున్న వారు తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని స్పష్టం చేశారు. కర్నూల్ నగరంలో టీజీవి కుటుంబం ఎప్పుడు ఇలాంటి చర్యలకు పాల్పడదని తెలియజేశారు. రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కర్నూలు నగరంలో ఇల్లు లేని వారు ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, అలాగే స్థలాలు ఉన్నవారు ఇల్లు కట్టుకోవడానికి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని స్వయంగా విజ్ఞప్తి చేస్తున్నారని, అలాంటి వ్యక్తిపై ఇలాంటి ఆరోపణలు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. అలాగే కర్నూల్ లో పరిశ్రమలు ఏర్పాటు ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ఎంతో కృషి చేస్తున్నారని వెల్లడించారు. ప్రస్తుతం ఏ క్యాంపు తో పాటు బి క్యాంపులో క్వార్టర్లను ఖాళీ చేసిన సమయంలో అక్కడ అనధికారికంగా నివాసం ఉన్నవారి నుంచి ఒక్కొక్కరి నుంచి వెయ్యి రూపాయలు వసూలు చేస్తూ తాము తిరిగి వాటిని స్వాధీనం చేస్తామని కొంతమంది ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలియజేశారు. ఎప్పటికైనా నిజాయితీగా పనిచేస్తున్న రాష్ట్ర మంత్రి టీజీ భరత్ పై అనవసరమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని స్పష్టం చేశారు.

# యూరియా కోసం రైతుల ఆందోళన ధర్నా.







**యాలాల సెప్టెంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**

సకాలంలో యూరియా అందించకపోవడంతో రైతులు అర్ధనారాలు ఆందోళనలు రోడ్డెక్కి ధర్నా చేసే విధంగా మారాయి. వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో ఉన్న రైతులకు సకాలంలో సరియైన మోతాదులో యూరియా లభించకపోవడంతో నియోజకవర్గంలోని 4 మండల కేంద్రాలలో రైతులు యూరియా కోసం ఆందోళనలో నిరసనలు చేపట్టారు. నియోజకవర్గంలోని పెద్దేముల్, యాలాల, తాండూర్ మండలం బషీరాబాద్ మండల రైతులు ప్రాథమిక వ్యవసాయ కార్యాలయ వద్ద ఆగ్రో రైతు కేంద్రాల వద్ద యూరియా కోసం పడికాపులు కాస్తూ, వేకు జాము నుంచే క్యూలైన్లో నించుంటున్నారు. తాండూరు పట్టణంలో ఈరోజు ఉదయం 5 గంటలకు ఆగ్రో రైతు కేంద్రం వద్ద యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నించోవడం జరిగింది కానీ ఆగ్రో రైతు కేంద్రం ఇప్పటివరకు తెర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో అక్కడికి చేరుకున్న బిఆర్ఎస్ నాయకులు రాజు గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు జరగాలేదని ఎద్దేవా చేశారు మరోవైపు యాలాల మండల కేంద్రంలో నిన్నటి సాయంత్రం నుంచే ఆగ్రో రైతు కేంద్రం వద్ద సొసైటీ కేంద్రాల వద్ద రైతులకు సకాలంలో యూరియా అందలేదు. దీంతో రాత్రి ఆగ్రో రైతు కేంద్రం వద్ద ఉద్రిత పరిస్థితి నెలకొంది. నేడు ఉదయం కూడా ఆగ్రో రైతు కేంద్రం వద్ద యూరియా వస్తుందని నమ్మకంతో రైతులు భారీ ఎత్తున చేరుకున్నారు. అయినా కూడా యూరియా రాకపోవడంతో రైతులు మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో తాండూర్ మహబూబ్నగర్ అంతర్ జిల్లా రహదారి ట్రాఫిక్ జాంతో వాహనాలు స్తంభించిపోయాయి. సుమారు రెండు గంటల పాటు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. వీరికి మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు కూడా అక్కడికి చేరుకొని ధర్నాకు మద్దతు తెలిపారు. తమకు సకాలంలో యూరియాను అందించాలని ,రైతులు డిమాండ్ నినాదాలతో హోరెత్తింది

# తూములు తెరవండి మహాప్రభో!

- **వరద నీరుతో నీట మునిగిన పంట పొలాలు**
- **తూములు మూసేసిన మారేపల్లి తండావాసులు**
- **ఇబ్బందులు ఎదుర్కొంటున్న మారేపల్లి గ్రామ రైతులు**
- **సమస్యను పరిష్కరించాలని తహాశీల్దార్ కు విన్నవించిన మారేపల్లి రైతులు**



**పెద్దేముల్, సెప్టెంబర్ 09(రిపబ్లిక్ న్యూస్):**

మూసిన తూములు తెరిచి రైతులకు న్యాయం చేయండి మహాప్రభో అంటూ రైతులు వేడుకున్నారు. ఈ మేరకు మంగళవారం తహాశీల్దార్ వెంకటేష్ ప్రసాద్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా.. వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ మండల పరిధిలోని మారేపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతులు 116/65, 116/137, 116/151, 116/152, 116/120 సర్వే నంబర్లలో సుమారుగా 15 నుంచి 20 ఎకరాల్లో వివిధ రకాల పంట పొలాలను సాగు చేస్తున్నారు. అయితే మండల పరిధిలోని మారేపల్లి తండా సమీపంలో గల బషీర్ కుంటలోకి వరదనీరు వెళ్తుంది. కానీ, గత నాలుగేళ్లుగా మారేపల్లి తండాకు చెందిన పలువురు రైతులు బషీర్ కుంట తూములు మూసేశారు. దీంతో వరద నీరు ముందుకు వెల్లకపోవడంతో మారేపల్లి గ్రామానికి చెందిన పలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తూములు మూయడం ద్వారా వరద నీరు ముందుకు వెళ్లలేక తూము పరిసర ప్రాంతాల్లో గల పంట పొలాలకు వరద నీరు వచ్చి చేరుతుంది. తద్వారా తాము తీవ్రంగా నష్టపోతున్నామని మారేపల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తూములు తెరిచి వరద నీరు సాఫీగా వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో రైతులు కోరారు.

# పత్తిపాక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## విద్యార్థులకు పాఠాలు బోధించిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9(రిపబ్లిక్ న్యూస్)**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలను మంగళవారం రోజున ఉదయం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించారు. ఈ విద్యాసంవత్సరం బడిబాట లో శ్రమించి పాఠశాలలో నూతనంగా యాభై మంది విద్యార్థుల నమోదు చేయించిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. తెలుగు,ఇంగ్లీష్, గణిత సామర్థ్యాలను స్వయంగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులతో పాఠాలు చదివించి, స్వయంగా బోర్డుపై గణిత సమస్యలను కలెక్టర్ గారే రాసి విద్యార్థులతో చేయించారు. విద్యార్థులకు పఠన నైపుణ్యల పెంపుదలకు ఉపాధ్యాయులు చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించారు.టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ వినియోగం, గ్రంధాలయ పుస్తకాల నిర్వహణ తీరు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల వర్క్ బుక్స్, నోట్స్, హోం వర్క్ లను పరిశీలించారు. మధ్యాహ్నభోజనం పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరంగా వండుతున్న విషయం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు పాఠశాలకు తాను మంజూరి చేసి పూర్తి చేయించిన తరగతి గదిని పరిశీలించారు పాఠశాల మౌళిక వసతుల కల్పన కొరకు అవసరమగు నిధులు ఐదు లక్షల ముప్పై అయిదు వేలరూపాయలను మంజూరు చేశారు అలాగే ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి ఎఫ్. ఎల్. ఎన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పాఠశాల నిర్ణయించుకున్న లక్ష్యాన్ని సాధించి విద్యాభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు.ప్రాథమిక పాఠశాల ఆవరణలోని అంగన్వాడీ కేంద్రాన్ని మరియు ఉన్నత పాఠశాలను సందర్శించి పదవతరగతి లో వందశాతం రిజల్ట్ సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న మండల విద్యాధికారి పోతు ప్రభాకర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్, పంచాయితీ రాజ్ ఇంజనీర్ రాజశేఖర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఖండేరావు పరీక్షిత్ నరేందర్ రావు, ఉపాధ్యాయులు అనుమల్ల శారదా, విద్యావాలంటీర్ చెక్కపల్లి అరుణ శ్రీ, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,గ్రామ పంచాయితీ కార్యదర్శి తాళ్ళ కిరణ్ కుమార్, అంగన్వాడీ టీచర్ వినోద తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం వాల్ పోస్టర్ ఆవిష్కరణ





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**

లయాన్స్ క్లబ్ ఆఫ్ చెన్నూర్ వారి ఆధ్వర్యంలో అంగ్రాజపల్లిలో గల ప్రభుత్వ ప్రాథమిక దవఖానలో ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన డాక్టర్ ఐత కృష్ణతేజ, ఏఎన్ఎం సిబ్బంది మరియు ఆశా సిబ్బంది చేతుల మీదుగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ ఈ సందర్భంగా డాక్టర్ ఐత కృష్ణ తేజ మాట్లాడుతూ.. చెన్నూర్ చుట్టుపక్క గ్రామా ప్రజలు, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాడి తిరుపతి, కార్యదర్శి లయన్ సొడం శ్రీనివాస్, కోశాధికారి, లయన్ నిమ్మల సాగర్, జోన్ చేర్ పర్సన్ మోదుగుపురం వెంకటేశ్వర్, ఐ క్యాంప్ చైర్పర్సన్ లయన్ కట్ట సదానందం, కో చైర్ పర్సన్ లయన్ కుంభం మల్లికార్జున్ రెడ్డి, లయన్ బెల్లంపల్లి నాగరాజు, లయన్ జక్కుల సత్యనారాయణ, లయన్ కాప్ప ప్రతాప్ సింగ్, ఎన్నం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జల జీవన మిషన్ పైప్ లైన్ నిర్మాణానికి భూమి పూజ



**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 9,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

మంగళవారంజలజీవన్ మిషన్ కింద ఓర్వకల్లు మండలకనమడకల గ్రామంలో 70 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన 90 వేల లీటర్ల కెపాసిటీ గల ఓ హెచ్ఎస్ఆర్ ట్యాంక్ మరియు పైప్ లైన్ నిర్మాణానికి కన్నమడకల గ్రామ నాయకులు సుధాకరయ్యా మరియు బొల్లారం వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి కారి యం. శ్రీనివాసులు మరియు %RWS% ఎయి శ్రీనివాసులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# విద్యార్థులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

## - లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి







**సెప్టెంబర్9 రిపబ్లిక్ న్యూస్విశాఖపట్నం / గాజువాక :**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కృషి చేయాలని, ముఖ్యంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే మెరుగైన విద్యను అందుకోవచ్చని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. జీవన శైలిలో నాణ్యమైన ఆహారం, వ్యాయామాన్ని అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమని ఆమె అన్నారు.

ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించేందుకు, గాజువాక గాంధీనగర్ వుడా కాలనీలోని ప్రియదర్శిని ఉన్నత పాఠశాలలో, లీ హెల్త్ డొమైన్ మరియు లీ ఫార్మా వారి సౌజన్యంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బాల బాలికలకు ఆంత్రోపోమెట్రిక్ కొలతలు, ఫిట్ ఇండియా ప్రోటోకాల్ పరీక్షలు, వైద్యులచే శారీరక పరీక్షలు నిర్వహించారు. చివరగా విద్యార్థులకు శారీరక, మానసిక ఆరోగ్యంపై సూచనలు అందజేశారు. కౌమారదశలో ఉన్న విద్యార్థుల ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడు తుందని ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శిబిరానికి అవకాశం కల్పించినందుకు పాఠశాల యాజమాన్యానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధిక, క్యాంప్ కోఆర్డినేటర్ సరోజిని, జయలక్ష్మి, పోషకాహార నిపుణులు మాధురి, భాగ్యలత, ప్రియదర్శిని పాఠశాల కరస్పాండెంట్ రామారావు, ప్రిన్సిపాల్ మార్కండేయులు, లీ ఫార్మా బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 9, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

మంగళవారంకర్నూలు కార్పొరేషన్ పరిధిలోని కల్లూరు అర్బన్ 36వ వార్డులో ఇళ్ల లేని పేదలు మంగళవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి ఇండ్లు మంజూరు చేయాలని ఇల్లు లేని నిరుపేదలువినతిపత్రం అందజేశారు. పేదలకు సెంటు భూమి పట్టాలు ఇచ్చినప్పటికీ ఇండ్లు మంజూరు కాలేదని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డిదృష్టికి తీసుకెళ్లిన సీపీఎం నాయకులు మద్దిలేటి, చిలకమ్మ తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే సానుకూలంగా హౌసింగ్ అధికారులను సంప్రదించి త్వరితగతిన ఇండ్లు మంజూరు చేయాలని ఆదేశించారు.

# పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో వాలంటరీ నియామకం సహకరించిన దాతలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9(రిపబ్లిక్ న్యూస్)**

పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నలుగురు వాలంటరీలను మూడు నెలల పాటు నియమించుటకు నిర్ణయం తీసుకున్నమని యాదవ చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ తెలిపారు ఒక్కొక్కరికి నెలకు గౌరవ వేతనంగా 4,500/- రూ. ఇచ్చుటకు ఖరారు చేసినట్లు ఆయన అన్నారుఇట్టి కార్యక్రమానికి దాతలు కొలుముల దామోదర్ యాదవ్(కెనడా)గంట రాములు యాదవ్ సంధనవేని రాజేందర్ యాదవ్ మేకల మల్లేశం యాదవ్ లు సహకరిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్బంగా యాదవ చారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసారు

# ఆర్బీఓఎల్ ఎండీ బుయ్యని సరళా రెడ్డి శుభాకాంక్షల వెల్లువ

**బెస్ట్ బిసినెస్ అవార్డు అందుకోవడం పట్ల హర్షం**

**సన్మానించిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గాజుల మాధవి కమలాకర్**



**తాండూరు, సెప్టెంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్):**

తాండూరు ఆర్బీఓఎల్ సంస్థ ఎండీ బుయ్యని సరళా రెడ్డి శుభాకాంక్షల వెల్లువ కొనసాగింది.ఇటీవల ప్రైవేటు మీడియా సంస్థ ఆధ్వర్యంలో బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డ్స్-2025 కార్యక్రమంలో ఆర్బీఓఎల్ ప్యాక్టరీ ఎండీ బుయ్యని సరళా రెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోనే సుస్థిరమైన వ్యాపారవేత్తగా బెస్ట్ ఎక్సలెన్స్ అవార్డ్ దక్కింది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా బుయ్యని సరళా రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు.ఇందులో భాగంగా మంగళవారం ఎండీ సరళా రెడ్డి నీ మహిళ నాయకులు, వ్యాపారులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గాజుల మాధవి కమలాకర్ మహిళాలతో వెళ్ళి బోకే అందించి సన్మానించారు.మరింత ఉన్నత శిఖరాలకు వెళ్లి మహిళలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో మహిళా నాయకులు సుమలత, జయశ్రీ, హర్సియా, తదితరులున్నారు.

# అక్షరాస్యతే ప్రగతికి ఆధారం

## అది సాధించిన గురువులకు సత్కారం



**అనంతపురము ( క్లాక్ టవర్), సెప్టెంబర్ 9,(రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని స్థానిక విశాలాంధ్ర బుక్ హౌస్ నందు తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ప్రముఖ మాండలిక కవి, ప్రధానోపాధ్యాయులు గోసల.నారాయణస్వామికి తెలుగు వెలుగు సేవా సంస్థ అధ్యక్షులు టి.వి.రెడ్డి ఆత్మీయ సత్కారం చేశారు.

ఈ సందర్భంగా ద్విభాషా కవి పూజారి ఈరన్న మాట్లాడుతూ అక్షరాస్యత సాధనకు గాడిచర్ల హరిసర్వోత్తమరావు వంటివారు గ్రంథాలయోద్యమంలో భాగంగా వయోజన విద్యను ప్రోత్సహించారు. సాహితీ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం 1887 ప్రాంతంలో తన శిష్యుల ద్వారా రాజ మండ్రిలో రాత్రి పాఠశాలలు నిర్వహించి.అక్షరాస్యతను సాధించారు. వీరి బాటలో తెలుగునాట ఎందరో ఉత్తమ ఉపాధ్యాయుల కృషి వల్ల అక్షరాస్యత శాతం కొంత మేరకు జరిగింది. అక్షరాస్యతే ప్రగతికి ఆధారం అది సాధించిన గురువులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కరించుకోవడం మన బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ కవులు హిదయతుల్లా,పూజారి ,జయరాములు,ఎస్.పరమేశ్వర రావు, మస్తానయ్య.తదితరులు పాల్గొన్నారు.

# గురువుకు ఘన సత్కారం

## - 25 ఏళ్ల సేవకు సిల్వర్ జూబ్లీ ఎక్సలెన్సీ అవార్డు




**సెప్టెంబర్9 రిపబ్లిక్ న్యూస్భద్రాచలం :** హిందీ ఉపాధ్యాయ వృత్తిలో 25 ఏళ్ల సేవతో వందలాది విద్యార్థుల జీవితాలను వెలుగులు నింపిన భద్రాచలం పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయుడు మొహమ్మద్ ఇలాహీ బక్ష్ కు సిల్వర్ జూబ్లీ ఎక్సలెన్సీ అవార్డు లభించింది. 2000 జూన్ 19న ప్రారంభమైన ఆయన బోధనా ప్రయాణంలో క్రమశిక్షణ, నిబద్ధత, తపన ప్రధాన సూత్రాలుగా కొనసాగాయి. విద్య అంటే పాఠాలకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ నిర్మాణం అని నమ్ముతూ విద్యార్థులను మార్గదర్శనం చేశారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, ఐటీసీ హెచ్ఆర్ మేనేజర్ శ్యామ్ కిరణ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కిటుకులే చేతుల మీదుగా ఆయన అవార్డుఅందుకున్నారు.

ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు ఆయనను ఆదర్శ ఉపాధ్యాయుడిగా అభివర్ణిస్తూ అభినందనలు తెలిపారు. ఐటీసీ అధికారులు కూడా ఇలాహీ బక్ష్ కృషి భవిష్యత్ తరాలకు ప్రేరణమని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేలు మంత్రులను ఘనంగా స్వాగతించిన ఎమ్మెల్యే అమిలినేని కుటుంబ సభ్యులు



**అనంతపురం (క్లాక్ టవర్) సెప్టెంబర్ 9,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లా కేంద్రంలో రేపటి రోజున జరగనున్న సూపర్ సిక్స్ – సూపర్ హిట్ బహిరంగ సభ కోసం విచ్చేసిన మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, మాజీ మంత్రి ప్రస్తుత రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ గారిని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కుటుంబ సభ్యులు వారి స్వగృహం బృందావనానికి సాధర స్వాగతం పలికారు.అనంతరం కుటుంబ సభ్యులు వారికి విందును ఇచ్చారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు.

# మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ ఉషరాణి మాతృమూర్తి కి నివాళులర్పించిన బిజెపి నాయకులు తెగదొడ్డి తిమ్మారెడ్డి



**గుత్తి సెప్టెంబర్ 09( రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి మండలం కెపిఎస్ వెన్యూ లో నివాసం ఉంటున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ ఉషారాణి మాతృమూర్తి స్వర్గస్తులైన నివాళులర్పించిన గుత్తిలోని పలువురు ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు బంధుమిత్రులు నివాళులర్పించి ఆవిడకి ఆత్మశాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు మరియు మోడల్ స్కూల్ స్కూల్ టీచర్ ఉమా దేవి, బాలికల జూనియర్ కాలేజ్ లెక్చరర్ జెకె రాము ఉపాధ్యాయులు నాగరాజు బిజెపి నాయకులు తెగ దొడ్డి తిమ్మారెడ్డి ఆదినారాయణ రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు బంధుమిత్రులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూరు బాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ గా బద్రి వలి







**గుత్తి సెప్టెంబర్ 09( రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూరు భాష దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ గా గుత్తి తెలుగుదేశం పార్టీ బర్దివలి నీ ఎంపిక చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు విడుదల చేసింది తెలుగుదేశం పార్టీ కోసం, బర్ది వలి నిబద్ధతతో 30 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం సమర్థవంతంగా పనిచేశాడు అన్ని వర్గాలతో సత్యంబంధాలు. ఉన్న బద్రి వలి అధిష్టానం గుర్తించి.. రాష్ట్ర ప్రభుత్వం.. డైరెక్టర్ అవకాశం కల్పించింది

గుత్తి పట్టణంలో బర్దివలి ని మర్యాదపూర్వంగా కలిసి పులహారంతో సన్మానం చేయడం జరిగినది..

ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ అధ్యక్షులు ఎంకే చౌదరి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ సీనా రమేష్

గుత్తి మాజీ మార్కెట్ చైర్మన్ మోడే. శ్రీనివాస్ యాదవ్ యంగన్నపల్లి సర్పంచ్ భరత్ శ్రీపురం సర్పంచ్ రామలింగమయ్య మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ ఊబిచర్ల ఆయకట్టు చైర్మన్ శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్ సుంకన్న ఈరన్న గౌడ్ కొత్తపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజనేయులు నరేంద్ర యాదవ్ కొత్తపల్లి రమణ. ఎర్రగుడి నారాయణస్వామి లచ్చనపల్లి మాజీ సర్పంచ్ తిరుపాల్.. మస్తాన్.. ఎం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయానికి 'చంద్రబాబు చీడ'

## హోరెత్తిన 'అన్నదాత పోరు' -కదం తొక్కిన రైతులు, వైసీపీ సమన్వయకర్తలు, శ్రేణులు








**అనంతపురం ( వ్యవసాయం) సెప్టెంబర్ 09,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి చంద్రబాబు తెగులు పట్టుకుందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. దశాబ్దాల క్రితమే వ్యవసాయ దండగ అని ప్రకటించిన చంద్రబాబు పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నట్లు చెప్పారు. యూరియా కొరత, రైతు సమస్యల పరిష్కారం కోసం వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురంలో 'అన్నదాత పోరు' నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి హాజరయ్యారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్‌క్లాక్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ఎత్తున రైతులతో కలిసి నరేష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, శింగనమల, తాడిపత్రి, రాప్తాడు సమన్వయకర్తలు శైలజానాథ్, పెద్దారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర ప్రసాద్‌రెడ్డి, పీఏసీ సభ్యుడు మహాలక్ష్మి శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు కదం తొక్కారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి ఆర్డీఓ కేశవనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 15 నెలలుగా రైతులు కష్టాల్లో కూరుకుపోయారని, వారి మొర ఆలకించే నాథులే కరువయ్యారని తెలిపారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుంటారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు నాణ్యమైన విత్తనాలు అందివ్వలేకపోయారని విమర్శించారు. అవసరమైన యూరియా కూడా అందుబాటులో ఉంచలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. సీజన్ ప్రారంభంలోనే డిస్ట్రిబ్యూటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమైందన్నారు. జిల్లాలో గత ఏడాది ఖరీఫ్, రబీకి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందించాలని డిమాండ్ చేశారు. చీనీ, అరటి, ఉల్లి, టమోటా.. ఇలా ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక రోడ్లపై పారేస్తున్న పరిస్థితి ఉందన్నారు. రైతులు పంట వేశాక మొవ్వకుళ్లు తెగులు, అగ్గి తెగులు, ఆకుమచ్చ తెగులు వంటివి వచ్చి పంటలను నాశనం చేస్తాయని.. ఈ రోజు రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి చంద్రబాబు తెగులు.. చీడ పట్టుకుందని మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న బాధపడితే ప్రభుత్వం కూలిపోకతప్పదని హెచ్చరించారు. హంద్రీనీవా నుంచి నీరు వస్తున్నా ఇక్కడి చెరువులకు నీరు ఇవ్వకుండా కుప్పానికి తీసుకెళ్లారని, ఇక్కడి రైతుల పొట్టగొట్టడం ఏంటని ప్రశ్నించారు. మమ్మల్ని పస్తు పెట్టి తీసుకెళ్లడం న్యాయమా? అని ప్రశ్నించారు. హంద్రీనీవాను వెడల్పు చేయడంతో పాటు హెచ్ఎల్‌సీ ఆధునీకరణ చేపట్టాలన్నారు. తుంగభద్ర నుంచి నీరు విడుదలైన నేపథ్యంలో తక్షణం హెచ్ఎల్‌సీ నార్త్, సౌత్ కెనాళ్లకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.



# ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంట ఏపీ మంత్రుల సందడి

## సూపర్ సిక్స్ సభ నేపథ్యంలో మంత్రులకు విందు ఇచ్చిన ఎమ్మెల్యే -మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకుల హాజరు
## ఆత్మీయంగా పలుకరించిన దగ్గుపాటి కుటుంబ సభ్యులు





**అనంతపురం (రామ్ నగర్), సెప్టెంబర్ 9,(రిపబ్లిక్ న్యూస్):** అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఇంట ఏపీకి చెందిన పలువురు మంత్రుల సందడి చేశారు. బుధవారం జరగనున్న సూపర్ సిక్ -సూపర్ హిట్ సభ కోసం ఏపీకి చెందిన పిలువురు కీలక మంత్రులు, ముఖ్య నాయకులు అనంతపురం వచ్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి నివాసంలో ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు. ఆయన ఆహ్వానం మేరకు మంత్రులు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, సత్య కుమార్, టీజీ భరత్, నారాయణ, గొట్టిపాటి రవి, రాంప్రసాద్ రెడ్డి, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, బండారు శ్రావణి శ్రీ, పల్లె సింధూర రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు వీరందర్నీ ఆహ్వానిస్తూ విందు ఏర్పాటు చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనాయకులంతా సందడిగా గడిపారు. సభ ఏర్పాట్లు, ముఖ్యమంత్రి రాకతో పాటు పలు అంశాల గురించి కాసేపు చర్చించుకున్నారు. తమను ప్రత్యేకంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే దగ్గుపాటికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ నాయకుడు విజ్జి పై అసత్య ప్రచారాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

## -పట్టణ సిఐ కి ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు.

**నందికొట్కూరు, సెప్టెంబర్ 09( రిపబ్లిక్ న్యూస్)** ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో గత 20 సంవత్సరాలుగా సామాజిక సేవ దృక్పథంతో పనిచేస్తున్న ఎంఆర్పిఎస్ సీనియర్ జిల్లా నాయకులు విజ్జి మాదిగ పై ఆత్మగౌరవానికి భంగం కలిగేలా కరపత్రాలు ముద్రించి అసత్య ప్రచారం చేసిన పల్లె నాగరాజు ప్రజాబంధు పార్టీ, కరపత్రాలు పంపిణీ చేసిన జాలం గారి శ్రీను లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మంగళవారం ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి నాయకులు లింగాల రామకృష్ణ మాదిగ, కనకం నాగన్న మాదిగ, ప్రేమ రాజు మాదిగ, సురేష్ మాదిగ లు పట్టణంలోనే పట్టణ పోలీస్ సర్కిల్ కార్యాలయం నందు సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు ప్రేమ్ రాజ్ మాదిగ, రామకృష్ణ మాదిగ కనకం మాదిగలు పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పనిచేసిన సీనియర్ నాయకులు ఎంతోమంది ఉద్యమ స్ఫూర్తితో సామాజిక దృక్పథంతో జాతి అభ్యున్నతి కోసం ఎంతో త్యాగం చేశారన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో



ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సగ్గేలా విజ్జి మాదిగ ఎన్నో ఉద్యమ పోరాటాలకు పాల్గొని ఉద్యమం కోసం అనేక సేవలు చేశారని పేర్కొన్నారు. అంతేకాకుండా సమాజంలో సేవా దృక్పథంతో వ్యవహరించే మనసత్వం కలిగిన వ్యక్తి నాయకులు విజ్జి మాదిగ అని స్పష్టం చేశారు. అలాంటి గొప్ప మనసుతో కుల మతానికి అతీతంగా దళిత సామాజిక వర్గానికి చెందిన శెట్టి సుజాత భర్త నాగన్న మరియు ప్రజాబంధు పార్టీ పల్లె నాగరాజు మధ్య జరిగిన విషయంలో నిరుపేద మహిళా అయినా శెట్టి సుజాత కుటుంబానికి అండగా నిలుస్తూ వారికి సహాయ సహకారాలు చేస్తే తప్పు అని వారు ప్రశ్నించారు. విజ్జి మాదిగ చే సహాయ సహకారాలు పొందినప్పుడు ఇలాంటి అసత్య ప్రచారాలు గుర్తుకు రాలేదా అప్పుడు మంచివాడు అయింది ఇప్పుడు మీకు వ్యతిరేకంగా నిరుపేద కుటుంబానికి అండగా ఉన్నాడని అసూయ పడడం కుట్ర పడడం, అవమానకర రీతిలో దుష్ప్రచారం చేయడం నాయకుడు అనుకుని చెప్పుకుంటున్న నీకు కనీసం సిగ్గుందా అని వారు మండిపడ్డారు. నీ చరిత్ర ఒక బురదమయమని, అవి మాట్లాడటం మొదలు పెడితే తట్టుకోలేవంటూ హెచ్చరించారు. అలాంటి మా ఉద్యమ సహచర ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు విజ్జి మాదిగ పై ప్రజా బంద్ పార్టీ నాయకుడు అని చెప్పుకుంటున్న పల్లె నాగరాజు తన ప్రవర్తన తీరు మార్చుకోకపోతే తగిన రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని, సామాజిక స్పృహతో వ్యవహరించాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జూపాడుబంగ్లా మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుల హనుక్ మాదిగ ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

## - పెగడపల్లి మండల పార్టీ అధ్యక్షుడు లోక మల్లారెడ్డి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 ( రిపబ్లిక్ న్యూస్ )** బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లోక మల్లారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాములపల్లి గ్రామంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాములపల్లి గ్రామం అన్ని ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ కి వెన్నుదన్నుగా ఉందని, రాబోయే స్థానిక ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కూడా అండగా ఉండాలని కోరారు. రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీని మరింత బలోపేత%శీ% చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేస్తూ పెగడపల్లి మండలంలో అధిక సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం తిరుపతి, మాజీ సర్పంచ్ తోట గంగాభవాని శ్రీనివాస్,రాజు ఆంజనేయులు, తోట మహేందర్,కట్ల తిరుపతి,పి.మల్లేశం, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, మాదారపు కర్ణాకర్ రావు, ఉప్పలంచ లక్ష్మణ్, మడిగెల తిరుపతి, వెల్మ సత్యనారాయణ రెడ్డి, కాశెట్టి వీరేశం, సుదర్శన్, అంజి, భూమయ్య, కొమురయ్య, ఒదయ్య, శంకరయ్య లతోపాటు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సిపి శ్రేణులతో
# హోరెత్తిన ఆత్మకూరు

**రైతుల తరపున సమస్యలపై గళం విప్పిన శిల్పా చక్రపాణి రెడ్డి**

**విజయవంతంగా సాగిన అన్నదాత పోరు కార్యక్రమం**



**ఆత్మకూర్ సెప్టెంబర్ 9, (రిపబ్లిక్ న్యూస్):** వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త సుధీర్ ధార ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మకూరు పట్టణం వైయస్సార్ సిపి కార్యాలయం నుండి కరివేనలోని ఆర్డిఓ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డిఓ వద్ద నిర్వహించిన అన్నదాత పోరు కార్యక్రమంలో శ్రీశైలం నందికొట్కూరు నియోజకవర్గ వైసిపి నాయకులు కార్యకర్తలు, రైతులతో కలిసి ఆర్డిఓకి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఎరువుల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిడిపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఎరువుల బ్లాక్ మార్కెట్ ను నియంత్రించడంలో రైతులకు సరైన మద్దతు ధరలు కల్పించడంలో, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని వారు పేర్కొన్నారు. రైతు శ్రేయస్సు కోసం వైఎస్ఆర్సిపి ఎల్లప్పుడూ పోరాడుతుంది. టిడిపి ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని శిల్పా చక్రపాణి రెడ్డి తమ ప్రసంగంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాతృభూమికి కళార్చన ఉత్సవాలలో వ్యాసరచన పోటీలకు విశేష స్పందన.

**తెలుగు, ఆంగ్ల, హిందీ భాష లలో జూనియర్, సీనియర్ విభాగాలలో వ్యాస రచన పోటీలు**

**నంద్యాల,సెప్టెంబర్ 09,(ప్రజా రిపబ్లిక్):** కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో, నంద్యాల లయన్స్ క్లబ్, ఐఎంఏ సంయుక్త నిర్వహణలో, రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో నిర్వహిస్తున్న మాతృభూమికి కళార్చన పోటీలలో భాగంగా మంగళ వారం తెలుగులో " స్వర్ణాంధ్ర- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మీ ఆలోచనలు " అంశంపై, ఆంగ్లంలో "సమాజంలో పెరుగుతున్న అవినీతి, దాని ప్రభావం, ఎలా నిరోధించాలి" అంశంపై, హిందీలో " స్ఫూర్తి కలిగించే నచ్చిన గొప్ప దేశ నాయకుని జీవిత విశేషాలు " అన్న అంశంపై వ్యాసరచన పోటీలు జూనియర్ ,సీనియర్స్ విభాగాలలో నిర్వహించారు. 500 మంది వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వ్యాసరచన పోటీలలో



పాల్గొన్నారు.

కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, సహాయ కార్యదర్శి డిసిపి శర్మ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్, కళారాధన సభ్యులు మజీద్, మధు వెంకటేశ్వర్లు,సూర్య, ఇస్మాయిల్ పోటీలు పర్యవేక్షించారు.

**బుధ, గురు వారాలలో నిర్వహించే పోటీలు:**

తెలుగు, ఆంగ్ల భాషలలో జూనియర్, సీనియర్ విభాగాలలో వక్తృత్వపు పోటీలు. ఉదయం 10 గంటలకు తెలుగులో "విద్యార్థి దశలో చదువుతో పాటు కలలు మరియు క్రీడల ప్రాధాన్యత"

మధ్యాహ్నం 2 గంటలకు ఆంగ్లంలో" కృత్రిమ మేధ ప్రయోజనాలు, దుష్పరిణామాలు" అన్న అంశంపై, హిందీలో గురువారం 12 గంటలకు "దేశ రక్షణలో సైనికుల త్యాగ నిరతి" అంశంపై వకృత్వ పోటీలు జరుగుతాయి.

# కుమారుడి బ్రహ్మోత్సవాలకు తండ్రి తరపున పట్టు వస్త్రాలు

**- కాణిపాకం వినాయకుడి బ్రహ్మోత్సవాలకు మహానందీశుని పట్టు వస్త్రాలు**

**మహానంది, సెప్టెంబర్ 9, (రిపబ్లిక్ న్యూస్):** శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ మహానందీశ్వర స్వామి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలు సమర్పించినట్లు ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి అర్జున శర్మ, ఆలయ ఉప ప్రధాన అర్చకులు మూలస్థానం శివశంకర శర్మ, జనార్దన శర్మ, అర్చకులు రఘుశర్మ, తదితరులు ఈవోతో కలిసి కాణిపాకం దేవస్థానానికి చేరుకుని శ్రీ మహానందీశ్వర



స్వామి వారి తరపున కాణిపాకం వినాయకుడికి పట్టు వస్త్రాలు అక్కడి అధికారులు, పండితులకు అందజేశారు.



కార్యక్రమంలో ఏఈఓ మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు
# విజయోత్సవ సభను జయప్రదం చేయండి

**పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



**శ్రీ సత్యసాయి(ప్రతినిధి), సెప్టెంబర్ 9,(రిపబ్లిక్ న్యూస్):** గత ఐదేళ్ల వైసిపి పాలనలో అప్పుల్లో కూరుకుపోయి ఉపిరి అందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆక్సిజన్ అందిస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కొత్త చెరువు మార్కెట్ యార్డ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కొత్త చెరువు ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు అప్ప కొండప్పగారి హరిప్రసాద్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టి ఈ రాష్ట్రాన్ని ఐసీయూ లోకి నెట్టారని విమర్శించారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను



90 శాతం అమలు చేశామని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు కృతజ్ఞతలు తెలపడానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నియోజకవర్గం నుంచి 350 వాహనాలకు పైగా ఏర్పాటు చేశామని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పడానికి ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న సొసైటీ అధ్యక్షులు హరిప్రసాద్ ,డైరెక్టర్లు లక్ష్మీదేవి, ముసలత్ అహమ్మద్ నిదర్శనమని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసారని గుర్తు చేశారు. సంక్షేమం అభివృద్ధి రెండూ సమానంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం అనంతపురంకు విచ్చేస్తున్న సందర్భంగా నియోజకవర్గం నుంచి కూటమి పార్టీల కార్యకర్తలు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కృతజ్ఞతలు తెలపాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఫోన్ ద్వారా కోరారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన సింగిల్ విండో పాలకవర్గ సభ్యులను పల్లె సింధూర రెడ్డి



ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శివప్రసాద్, రామకృష్ణ వలిపి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్, సాలక్క గారి శ్రీనివాసులు, కురువ శ్రీనివాసులు వలిపి శ్రీనివాసులు , నవీన్ కుమార్, శేషాద్రి నాయుడు ,దివ్య తేజ , అరుణా చౌదరి మాణిక్యం బాబా , బైరాపురం సర్పంచ్ రవి ,బండ్లపల్లి మాజీ సర్పంచ్ కిష్టప్ప ,పోతులకుంట సూర్యనారాయణ, శేషప్ప ,మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ , కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కోసం రైతులు ఆందోళన చెందొద్దు

**- మహానంది మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి**






**మహానంది, సెప్టెంబర్ 9, (రిపబ్లిక్ న్యూస్):** యూరియా కోసం రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేటు డీలర్ల ద్వారా ప్రతి రైతుకు యూరియా అందజేస్తామని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి తెలిపారు. గాజులపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి, సిబ్బంది ఇంటింటికి తిరిగి రైతులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ రైతులు సాధారణ యూరియా బదులు నానో యూరియా వాడాలన్నారు. నానో యూరియా వాడటం ద్వారా పంటకు 80% నత్రజని అందుతుందన్నారు. పంటపై నేరుగా పిచికారి చేయడం వలన పంట అన్ని భాగాలకు సులభంగా చేరుతుందన్నారు. దీంతో పాటు పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని చెప్పారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. ఖర్చు సైతం తగ్గుతుందని రైతులకు సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని, పంట నమోదుకు ఈ నెల 30వ తేదీ చివరి తేదీ అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీనివాస రెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామ ఉద్యాన శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో యూరియా సమృద్ధిగా లభ్యం

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల ప్రతినిధి, సెప్టెంబర్9 (రిపబ్లిక్ న్యూస్)**



ఖరీఫ్ 2025 సీజన్‌కు రైతులకు అవసరమైన యూరియా సరఫరా సమృద్ధిగా ఉందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోగంటి సత్యనారాయణ (బాబు) తెలిపారు.కంచికచర్ల మండలం: 1359 ఎం.టి. యూరియా నిల్వ. వీటిలో వ్యాపారస్తుల వద్ద 75 ఎం.టి., సొసైటీ వద్ద 10 ఎం.టి. ఉంది.వీరులపాడు మండలం: 1182 ఎం.టి. యూరియా నిల్వ. వీటిలో వ్యాపారస్తుల వద్ద 53 ఎం.టి., సొసైటీ వద్ద 15 ఎం.టి. ఉంది.ఈ నిల్వలు సెప్టెంబర్ 9, 2025 నాటికి అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని శాసన సభ్యురాలు, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు.

# సెప్టెంబర్ 15న రాష్ట్ర లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి : ఎస్.కె. హస్సేన్

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్9 (రిపబ్లిక్ న్యూస్)**




భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను తిరిగి కొనసా గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న రాష్ట్ర లేబర్ కమిషనర్ ఆఫీస్‌ను ముట్టడించ నున్నట్లు ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు ఎస్.కె. హస్సేన్ తెలిపారు. నందిగామ సిఐటియు కార్యాలయంలో ముట్టడి పోస్టర్‌ను కార్మికులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను అమలు చేయాలని, అందుకోసమే ముట్టడి కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. ఈ నెల 15న జిల్లాలోని అన్ని భవన నిర్మాణ కార్మికులు పని బంద్ చేసి పెద్ద ఎత్తున ముట్టడిలో పాల్గొనాలని యూనియన్ తరపున పిలుపునిచ్చారు. ఆవిష్కరణ కార్యక్రమంలో షేక్ మునాఫ్, షేక్ నాగుల్ మీరా, షేక్ గౌస్, షేక్ మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ మాచవరం దాసాంజనేయ స్వామి ఆలయంలో కొత్త పాలకవర్గ ప్రమాణ స్వీకారం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్9 (రిపబ్లిక్ న్యూస్)**విజయవాడ మాచవరం దాసాంజనేయ స్వామి ఆలయంలో 12 మంది కొత్త పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే బొండా ఉమా కొత్త కమిటీకి ఆలయ అభివృద్ధికి కృషి చేయమని సూచించారు. చైర్మన్‌గా జనసేన పార్టీ నుండి చోటిశెట్టి కృష్ణప్రసాద్, డైరెక్టర్లుగా ఇతర సభ్యులు నియమితు లయ్యారు. మిత్రపక్షాలైన బీజేపీ, టిడిపి ప్రతినిధులకు కూడా గుర్తింపు ఇవ్వబడింది. కొత్త పాలకవర్గం భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ హిందూ సంస్కృతి%-% సాంప్రదాయాలను కాపాడే విధంగా సేవలందించనుంది.

# గొల్ల చెరువు కబ్జాలను అడ్డుకొని హద్దులను ఏర్పాటు చేయండి.






**తాండూరు సెప్టెంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్)**

గొల్ల చెరువు శిఖం భూమినీ కబ్జాదారుల పైన చర్య తీసుకొని ,అక్రమ నిర్మాణాలను ఆపివేసి,

సర్వే చేసి హద్దులను ఏర్పాటు చేయాలని, తాండూరు మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం, నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మరియు ఇరిగేషన్ అధికారులకు గొల్ల చెరువు కబ్జాల పై పిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా మత్స్య కార్మిక సంఘం,గొల్ల చెరువు మత్స్య సహకార సంఘం మాట్లాడుతూ

గత రెండు నెలల క్రితం గొల్ల చెరువు కబ్జాలపై పిర్యాదు చేయడం జరిగిందనీ తెలిపారు, గొల్ల చెరువు శిఖం భూమి సర్వేచేయాలనీ హద్దు రాళ్లు ఏర్పాటు చేయలని ,కబ్జా దారులు శిఖం భూమిలోఇల్లు నిర్మాణం చేస్తున్నారు, వాటిని తొలగించాలని ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.ఇంతవరకు అధికారులు ఏ చర్యలు చేపట్టలేరని అన్నారు .మళ్ళీ సబ్ కలెక్టర్,మరియుఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి పిర్యాదు ఇప్పుడు మరోజిల్లా మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం,గొల్ల చెరువు మత్స్య సహకార సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం ప్రధాన కార్య దర్శి అంబానీ బసయ్య ముదిరాజ్,గొల్ల చెరువు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు,జంగం నరహరి ముదిరాజ్,కార్యదర్శి జంగం ఆంజనేయులు ముదిరాజ్,మంత టి రాజు ముదిరాజ్,పకీరప్ప ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com